

తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు

తెలంగాణ
# జీవగడ్డ
ఎడిటర్:
మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక




ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , గురువారం 26-02-2026 సంపుటి :02 సంచిక : 139 పేజీలు :04 వెల : 3.00

## లొంగిపో గణపతి సోదరుడి విజ్ఞప్తి




**జగిత్యాల, ఫిబ్రవరి 25:**
దశాబ్దాల పాటు మావోయిస్టు పార్టీని తన కనుసన్నల్లో నడిపి.. ప్రస్తుతం వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న అగ్రనేత గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ రావు వెంటనే పోలీసుల ఎదుట లొంగిపోవాలని ఆయన కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు.దశాబ్దాల పాటు మావోయిస్టు పార్టీని తన కనుసన్నల్లో నడిపి.. ప్రస్తుతం వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న అగ్రనేత గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ రావు వెంటనే పోలీసుల ఎదుట లొంగిపోవాలని ఆయన కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. బుధవారం గణపతి సోదరుడు రాంచంద్రరావు జగిత్యాలలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. మిగిలిన జీవితం తమతో గడపాలని గణపతికి సోదరుడు రాంచంద్రారావు విజ్ఞప్తి చేశారు. గణపతి కోసం ఊరు, కుటుంబం అంతా ఎదురు చూస్తోందన్నారు. తన సోదరుడు గణపతికి ఎటువంటి హాని తలపెట్టవద్దని ఈ సందర్భంగా పోలీసులను కోరారు.తన సోదరుడు గణపతి నేపాల్‌లో ఉన్నారని.. పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు వార్తల్లో చూశానని ఈ సందర్భంగా రాంచంద్రరావు పేర్కొన్నారు. పుట్టిన గడ్డ కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో కొట్లాడాలంటూ గణపతికి మీడియా ద్వారా సోదరుడు సూచించారు. 43 ఏళ్ల నుంచి నీ కోసం ఎదురు చూస్తున్నామని పేర్కొన్నారు. మావోయిస్టులంతా లొంగిపోయారని.. నువ్వు కూడా లొంగిపోవాలంటూ సోదరుడుకి రాంచంద్రారావు హితవు పలికారు.మంగళవారం హైదరాబాద్‌లో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట మావోయిస్టు అగ్రనేతలు దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి, నూనె నరసింహారెడ్డి తదితరులు లొంగిపోయారు. అదే సమయంలో మావోయిస్ట్ అగ్రనేత గణపతి నేపాల్‌లో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ప్రస్తుతం ఆయన వృద్ధాప్య సమస్యలతోపాటు అనారోగ్యంతో బాధపడుతున్నట్లు సదరు వార్తా కథనాల్లో వెల్లడైంది.

## త్వరలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'

రాష్ట్రాన్ని అంతర్జాతీయ పెట్టుబడులకు గమ్యస్థానం చేయడమే లక్ష్యం
ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచేలా కొత్త విధానం రూపకల్పన
రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ముందుకురావాలి
పారిశ్రామికవేత్తలకు మంత్రి శ్రీధర్‌బాబు ఆహ్వానం







## కోమలి ఆత్మహత్య

**నిజాలు బయటపెట్టిన రాయదుర్గం ఇన్‌స్పెక్టర్**

హైదరాబాద్, ఫిబ్రవరి 25: తెలంగాణలో యువ యూట్యూబర్ కోమలి(21) ఆత్మహత్య సంచలనం రేపుతోంది. మణికొండలోని చిత్రపురికాలనీలో తన గదిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది కోమలి. యూట్యూబర్ సూసైడ్‌పై రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ వెంకన్న స్పందిస్తూ.. ఆత్మహత్యకు గల కారణాలు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. తన ప్రేమను అఖిల్ నిరాకరించడం వల్లే కోమలి సూసైడ్ చేసుకుందని తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డితో శంతను నారాయణ్ భేటీ



హైదరాబాద్, ఫిబ్రవరి 25: అడోబ్ సీఈవో, తెలంగాణ రైజింగ్-2047 విజన్ బోర్డు సభ్యులు శంతను నారాయణ్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. బుధవారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో రేవంత్ రెడ్డితో శంతను నారాయణ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గ్లోబల్ ట్రెండ్స్.. అవకాశాలపై ప్రభుత్వ పరంగా చేపట్టాల్సిన చర్యల గురించి సీఎంతో శంతన్ నారాయణ్ చర్చించారు. అలాగే గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్, గ్రీన్ ఎనర్జీ, ఉద్యోగాలపై ఏఐ ప్రభావం, స్కిల్లింగ్ అండ్ రీ స్కిల్లింగ్‌కు సంబంధించిన అంశాలపై వీరిరువురు చర్చించారు.తెలంగాణను మాన్యుఫ్యాక్చరింగ్ పవర్‌గా తీర్చిదిద్దాలని, అందుకు కొన్ని ముఖ్యమైన సంస్థలను ఆకర్షించేలా ప్రణాళికలు రూపొందిచాల్సిన అవసరం ఉందని ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఎకానమీపై ఏఐ రెవల్యూషన్ ప్రభావం, రాబోయే రోజుల్లో ఏఐని సమర్ధవంతంగా వినియోగించుకునే అంశాలపై శంతను నారాయణ్‌తో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు మరింత సహకరించాలని ఈ సందర్భంగా శంతను నారాయణ్‌ను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

# త్వరలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'



హైదరాబాద్, ఫిబ్రవరి 25: తెలంగాణను అంతర్జాతీయ పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చాలనే లక్ష్యంతో త్వరలోనే 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'కు శ్రీకారం చుట్టబోతున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడిదారులకు పూర్తిస్థాయిలో భరోసా కల్పించేలా, ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచేలా అందరితో చ ర్చించి ఈ కొత్త విధానాన్ని రూపొందిస్తామన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్‌లో ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్‌టీసీసీఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్రోత్ ఎక్స్ 2026' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. గ్రోత్ అంటే యాదృచ్ఛికంగా వచ్చేది కాదని, భావితరాల భవిష్యత్తు కోసం శాస్త్రీయంగా, ప్రణాళికాబద్ధంగా రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగానే రాష్ట్రప్రభుత్వం 'తెలంగాణ విజన్ 2047'ను రూపొందించిందన్నారు. ప్రస్తుతం 200 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న తెలంగాణను, 2034నాటికి ఒక ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ లక్ష్య సాధనకు, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి "క్యూర్-ప్యూర్-రేర్" అనే త్రిముఖ వ్యూ హాన్ని అమలు చేస్తున్నామన్నారు. అన్ని ప్రాంతాల ను వృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే తమ అజెండా అని స్పష్టం చేశారు. ఏఐ, ఇండస్ట్రీ 5.0 లాంటి టెక్నాలజ?సతో వర్క్ కల్చర్‌లో మార్పు వచ్చిందని, రాబోయే రోజుల్లో కంపెనీల కంటే "ఎకో సిస్టం"కే ప్రాధాన్యత ఉంటుందన్నారు. పరిశ్రమలకు కేవలం అనుమతులు ఇచ్చే వ్యవస్థలా కాకుండా, వారితో కలిసి నడిచే భాగస్వామిగా ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను మంత్రి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, ప్రముఖ వైద్యుడు డా.నాగేశ్వర్ రెడ్డి, ఎఫ్‌టీసీసీఐ ప్రెసిడెంట్ ఆర్.రవి కుమార్, స్కై రూట్ ఏరోస్పేస్ ప్రతినిధి పవన్, గ్రోత్ ఎక్స్ 2026 కన్వీనర్ పంకజ్ దివాన్ తదితరులు పాల్గొన్నారు.

# కోమలి ఆత్మహత్య



హైదరాబాద్, ఫిబ్రవరి 25: తెలంగాణలో యువ యూట్యూబర్ కోమలి(21) ఆత్మహత్య సంచలనం రేపుతోంది. మణికొండలోని చిత్రపురికాలనీలో తన గదిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది కోమలి. యూట్యూబర్ సూసైడ్‌పై రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ వెంకన్న స్పందిస్తూ.. ఆత్మహత్యకు గల కారణాలు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. తన ప్రేమను అఖిల్ నిరాకరించడం వల్లే కోమలి సూసైడ్ చేసుకుందని తెలిపారు. అఖిల్, కోమలి ఇద్దరూ విశాఖపట్నానికి చెందిన వారని.. అక్కడే వారికి పరిచయం ఏర్పడిందన్నారు.ఆ తర్వాత కోమలి చదువు నిమిత్తం, అఖిల్ జాబ్ కోసం హైదరాబాద్‌కు వచ్చినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. అఖిల్‌ను ఇష్టపడిన కోమలి.. అదే విషయాన్ని అతడికి చెప్పిందన్నారు. అప్పటికే అఖిల్ వేరే అమ్మాయితో రిలేషన్‌లో ఉండడం వల్ల ఆమె ప్రేమను నిరాకరించినట్లు ఇన్‌స్పెక్టర్ వెంకన్న తెలిపారు. దీంతో ఆరు నెలల క్రితం కోమలి ఓసారి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని.. ఆ సమయంలోనే అఖిల్‌ను ప్రేమిస్తున్న విషయం తల్లికి తెలిసిందన్నారు. కోమలిని పెళ్లి చేసుకోమని తల్లి అఖిల్‌ను అడగ్గా.. దానికి కూడా అతడు నిరాకరించాడని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.ఆత్మహత్యకు ముందు మాట్లాడదామని అఖిల్‌ను కోమలి పిలిచిందని.. అప్పుడు కూడా ప్రేమ ప్రస్తావన తీసుకురాగా మరోసారి అఖిల్ నిరాకరించినట్లు వెంకన్న చెప్పారు. తన ప్రేమను అఖిల్ అంగీకరించకపోవడంతోనే ఆమె ఆత్మహత్య చేసుకుందని ఇన్‌స్పెక్టర్ వెల్లడించారు. ఇదే విషయాన్ని కోమలి తన డైరీలో కూడా రాసుకుందని చెప్పారు. కోమలి ఆత్మహత్యలో అఖిల్ ప్రమేయం ఉందని తెలిస్తే అతనిపై తప్పకుండా కేసు నమోదు చేస్తామని రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ వెంకన్న స్పష్టం చేశారు.

# మ్యూల్ అకౌంట్లపై తెలంగాణ పోలీసుల ఉక్కుపాదం

వేల ఖాతాలకి పోలీసుల చెక్
తెలంగాణ పోలీసులు ఆపరేషన్ క్రాక్‌డౌన్ ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా సైబర్ క్రైమ్‌పై 16 జిల్లాల్లో ఒకేసారి ఈ భారీ ఆపరేషన్ చేపట్టారు. మ్యూల్ బ్యాంక్ ఖాతాలపై సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు ఫోకస్ పెట్టారు.
మ్యూల్ అకౌంట్లపై తెలంగాణ పోలీసుల ఉక్కుపాదం.. వేల ఖాతాలకి పోలీసుల చెక్




హైదరాబాద్, ఫిబ్రవరి 25 : తెలంగాణ పోలీసులు ఆపరేషన్ క్రాక్‌డౌన్ ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా సైబర్ క్రైమ్‌పై 16 జిల్లాల్లో ఒకేసారి ఈ భారీ ఆపరేషన్ చేపట్టారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా మ్యూల్ బ్యాంక్ ఖాతాలపై సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు ఫోకస్ పెట్టారు. 2025లో రాష్ట్రంలో 4,775 మ్యూల్ అకౌంట్లు ఉన్నట్లు గుర్తించారు. ఈరోజు(బుధవారం) జరిపిన ఆపరేషన్‌లో 1,888 అనుమానాస్పద ఖాతాలకు సైబర్ సెక్యూరిటీ అధికారులు బ్యూరో చెక్ పెట్టారు. ఈ క్రమంలోనే 137 బ్యాంక్ బ్రాంచ్‌ల్లో సోదాలు చేశారు. దేశవ్యాప్తంగా 9,431 క్రైమ్ లింకులు ఉన్నట్లు వెల్లడించారు. తెలంగాణలోనే 782 కేసులతో మ్యూల్ అకౌంట్లకు ఈ సంబంధం ఉందని వివరించారు.137 పోలీస్ టీమ్స్ 512 మంది సిబ్బందితో ఈ సోదాలు నిర్వహించారు. కొన్ని బ్రాంచ్‌ల్లో వందల సంఖ్యలో మ్యూల్ ఖాతాలు ఉన్నట్లు గుర్తించారు. సుల్తాన్ బజార్‌లో ఒకే అకౌంట్‌కు 496 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. సూర్యాపేటలో 4 బ్రాంచ్‌లలో 298 అనుమానాస్పద ఖాతాలు, చిన్న బ్యాంకులు =ు+ూ కోసం నేషనల్ బ్యాంకుల సిస్టమ్ వినియోగించినట్లు తమ పరిశీలనలో తేలిందన్నారు. సరైన వెరిఫికేషన్ లేకపోవడంతో సైబర్ నేరగాళ్ల మ్యూల్ అకౌంట్స్‌తో దందాలకు పాల్పడుతున్నారని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ఏజెంట్‌లా వ్యవహరిస్తున్న హైడ్రా కమిషనర్

హైదరాబాద్: హైడ్రా కమిషనర్ రంగనాథ్ కాంగ్రెస్ ఏజెంట్‌లా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మండిపడ్డారు. కూకట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మంగళవారం ఆయన మాట్లాడారు. సున్నం చెరువులో ఐదెకరాల భూమిని వదిలేసి హైడ్రా అధికారులు ఎలా కంచె వేస్తున్నారని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో ఉన్న పెద్ద పెద్ద బిల్డర్లను భయపెట్టే ప్రయత్నిం చేస్తున్నారని, నేను స్వయంగా ఫోన్ చేసినా స్పందించడం లేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి చేసిన ఐడీఎల్, మైసమ్మ చెరువు, సున్నం చెరువు పరిసరాల్లో కనీసం లైట్లు కూడా నేడు వెలగడం లేదన్నారు.ముస్లిం గ్రేవ్‌యార్డ్ విషయంలో కూడా హైడ్రా కమిషనర్ జోక్యం చేసుకుంటూ రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషనర్ తీరుపై సెంట్రల్ విజిలెన్స్‌తోపాటు కేంద్ర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని కృష్ణారావు అన్నారు. అభివృద్ధి కోసం హైడ్రా అధికారులకు సహకరిస్తామని, పేదల జోలికి వస్తే ఊరుకోబోమన్నారు. సున్నం చెరువుపై సమగ్ర విచారణ చేపట్టాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

# ఆ చిన్నారి ఘటన మానవత్వానికే మాయనిమచ్చ

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 25 : నాగర్ కర్నూల్ జిల్లాలో ఇటీవల కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన గొడవలో రెండు నెలల చిన్నారి మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బాధిత కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పరామర్శించారు. తమకు న్యాయం చేయాలని చిన్నారి కుటుంబ సభ్యులు ఆందోళన చేస్తున్నారు. బాధిత కుటుంబం ఆందోళన చేస్తున్న శిబిరం వద్దకి వెళ్లి వారితో మాట్లాడి ధైర్యం చెప్పారాయన. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.రోడ్లు.. తాగునీటికి ధులివ్వండిహంతకులను ప్రభుత్వం వెంటనే శిక్షించాలి..ఘోరాతి ఘోరమైన మానవత్వానికి మచ్చ తెచ్చే విధంగా చిన్నారిని హత్యచేశారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలల పసిగుడ్డు ప్రాణాలు తీసిన హంతకులను ప్రభుత్వం వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. మల్లన్న జాతరలో చిన్నారి తల్లి దర్శనం అడిగినందుకు ఆ పాపను పొట్టనపెట్టుకున్నారని మండిపడ్డారు. దేవుడు దర్శనం అడిగిన పాపానికి.. దాడి చేసి మానవత్వానికే మచ్చ తెచ్చారని ఆగ్రహించారు. ఈ దారుణానికి పాల్పడిన వారు ఎంతటి వారైనా శిక్ష పడాల్సిందేనని హెచ్చరించారు.బాధితులకు మేం అండగా ఉంటాం...'పసిగుడ్డు ముఖం చూసి తండ్రిని వదలిపెట్టమని ప్రాధేయపడ్డ.. వదలకుండా కాలితో ఆ పాపను తన్నితే చనిపోయింది. యూనిఫామ్‌కి విలువ లేకుండా హంతకులను కాపాడే ప్రయత్నం పోలీసులు చేస్తున్నారు. రెండు నెలల పసిగుడ్డుకు కులం తెలుసా..?, మనుషులను చిన్నచూపు చూసి దర్శనానికి రానివ్వకుండా చేయడం ఘోరం. హంతకులు ఎవరైనా.. ఏ పార్టీవారైనా కచ్చితంగా శిక్షించాల్సిందే. ఈ ఘటనకు కారణమైనా ఎనిమిది మందిని అరెస్టు చేయాల్సిందే. శిక్షపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ ఘటనపై స్పందించాలి. బాధిత కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాల్సిందే. పొత్తిళ్లలోని పసిగుడ్డును హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాల్సిందే. న్యాయం జరిగేదాకా పోరాటం ఆపకండి. దుర్మార్గులను శిక్షించేదాకా వదిలిపెట్టొద్దు. ఈ ఘటనకు కారణమైనా ఎనిమిదిమందిపై హత్యానేరం మోపకపోతే శాసనసభలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీస్తాం. బాధిత కుటుంబాన్ని కంటికి రెప్పల కాపాడుకుంటాం.

తెలంగాణ
జీవగడ్డ
ఎడిటర్:
మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక








# భారత్-జింబాబ్వే మ్యాచ్




## రింకు సింగ్‌పై టీమిండియా కీలక అప్‌డేట్

టీమిండియా స్టార్ బ్యాటర్ రింకు సింగ్ ఉన్నట్టుండి జట్టుని వీడిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే అతడిపై టీమిండియా ఓ కీలక అప్‌డేట్ ఇచ్చింది. సూపర్ 8లో జింబాబ్వేతో గురువారం జరిగే మ్యాచ్‌లో రింకు అందుబాటులో ఉంటాడని టీమిండియా బ్యాటింగ్ కోచ్ కోటక్ స్పష్టం చేశారు.టీమిండియా స్టార్ బ్యాటర్, ఫినిషర్ రింకు సింగ్ మంగళవారం ఉన్నట్టుండి జట్టుని వీడిన సంగతి తెలిసిందే. కుటుంబ అత్యవసర కారణాల వల్ల రింకు స్వగ్రామానికి వెళ్లినట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. అతడి తండ్రి కచన్‌చంద్ సింగ్ క్యాన్సర్‌తో పోరాడుతూ వెంటిలెటర్‌పై చికిత్స తీసుకుంటున్నట్లు సమాచారం. గురువారం చెన్నైలోని చిదంబరం వేదికగా భారత్.. జింబాబ్వేతో కీలక పోరులో తలపడనుంది. రింకు ఉన్నట్టుండి జట్టును వీడటంతో అభిమానుల్లో ఆందోళన మొదలైంది. ఈ నేపథ్యంలోనే రింకు సింగ్‌పై టీమిండియా ఓ కీలక అప్‌డేట్ ఇచ్చింది.సూపర్ 8లో జింబాబ్వేతో గురువారం జరిగే మ్యాచ్‌లో రింకు సింగ్ అందుబాటులో ఉంటాడని టీమిండియా బ్యాటింగ్ కోచ్ శితాంశు కోటక్ స్పష్టం చేశారు. 'రింకు తండ్రి అనారోగ్యంతో ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కుటుంబంతో ఉండటానికి రింకు జట్టు వీడాడు. కానీ జింబాబ్వేతో మ్యాచ్‌కు అతడు అందుబాటులో ఉంటాడు. బుధవారం సాయంత్రానికి రింకు భారత జట్టుతో చేరుతాడు' అని కోటక్ స్పష్టం చేశాడు.డిఫెండింగ్ ఛాంపియన్ భారత్‌కు జింబాబ్వేతో మ్యాచ్ అత్యంత కీలకం. సూపర్ 8లో దక్షిణాఫ్రికాపై 76 పరుగుల తేడాతో భారత్ ఓటమిపాలైంది. దీనివల్ల నెట్ రన్‌రేట్ -3.800కు పడిపోయింది. కాబట్టి ఈ మ్యాచ్‌లో భారీ తేడాతో గెలిస్తేనే సెమీస్ ఆశలు సజీవంగా ఉంటాయి. మరోవైపు టాప్ ఆర్డర్ బ్యాటింగ్ వైఫల్యం జట్టును కలవరపెడుతోంది. అభిషేక్ శర్మ ఫామ్ జట్టుకు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇటు ఫినిషర్‌గా రింకు సింగ్ కూడా మంచి ప్రదర్శనలు చేయలేదు. జింబాబ్వేతో మ్యాచ్‌లో కట్టుదిట్టమైన ప్రణాళికతో బరిలోకి దిగి విజయం సాధించాలని టీమిండియా అభిమానులు కోరుకుంటున్నారు.











# విజయ్ దేవరకొండ-రష్మిక మందన్నల వివాహం

విజయ్ దేవరకొండ-రష్మిక మందన్నల వివాహం మరో రోజులో (గురువారం) ఉదయ్‌పూర్ లో జరుగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పటికే నూతన వధూవరులు, సమీప బంధువులు ఇప్పటికే కల్యాణ వేదికకు చేరుకోగా సినీ, రాజకీయ సెలబ్రిటీలు ఒక్కొక్కరే అక్కడకు చేరుకుంటున్నారు. హల్దీ, సంగీత్ వంటి వరుస సెలబ్రేషన్స్‌తో ఫుల్ బిజీగా ఉన్నారు. అయితే.. విజయ్, రష్మిక వివాహం సందర్భంగా ప్రధాని మోదీ ఈ జంటకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ లేఖలో.. శ్రీమతి మాధవి గారు, గోవర్ధన్ రావు దేవరకొండ గారు మీరు పంపిన వివాహ ఆహ్వానం అందిందని అంటూ, దేవరకొండ, మందన్న కుటుంబాలకు అభినందనలు తెలిపారు. ఇన్నాళ్లు తెరపై అలరించారని, ఇకపై విజయ్, రష్మిక జీవితాల్లో ఒక కొత్త అధ్యాయం ఆరంభం అవుతున్నదని, వారు కలకాలం కలిసి ఉండాలని, పరస్పర ప్రేమ, ఆలోచనతో బాధ్యతలను పంచుకుని, ఒకరినొకరు అర్థం చేసుకుని, బలాలను తెలుసుకుని, భాగస్వాములుగా జీవన ప్రయాణం కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు. ఈ సందర్భంగా వధూవరులకు, కుటుంబ సభ్యులకు నా ఆశీర్వాదాలు, శుభాకాంక్షలు అంటూ వ్రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

